నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1
శనివారం 29 జులై 2023

వరి, పత్తి చేల పరిశీలన

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలంలోని సాదువేల్లిలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ వరి, పత్తి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాల చేలల్లో నీళ్ల నిల్వ ఉండడం వల్ల తెగుళ సోకే అవకాశముందని, వర్షం తగ్గగానే పొలంలో ఉన్న అధిక నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. పత్తి పంటలో వేరు కుళ్లు వంటి తెగుళ్లు రాకుండా ఉండటానికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. రైతు బీమా కోసం ఆగస్టు 5వ తేదీ లోపల దరఖాస్తును వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ రాజేష్ కుమార్, ఏఈఓ మనోజ్ కుమార్, సర్పంచ్ మీస సత్యలక్ష్మి, రైతులు బాలరాజు,శ్రీరాములు, శ్రీను పాల్గొన్నారు.


శివాలయం హుండీ ఆదాయం రూ.1.18లక్షలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పార్వతి భీమలింగేశ్వర దేవాలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారి గోపాలపురం ఆంజనేయస్వామి దేవాలయ ఈవో టీ.చలపతి ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు.లక్షా 18 వేలా 60 రూపాయల ఆదాయం వచ్చిందని ఈఓ కొండారెడ్డి తెలిపారు.ఎనిమిది నెలలకు ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మెన్ కీత మల్లికార్జున్, గుండా రమేష్,పొనుగుపాటి అశోక్,వంకాయల పద్మావతి, సుజాత, కళావతి, నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి,రెంటాల రవిశర్మ, తదితరులు పాల్గొన్నారు.

కోదాడ...
ఎమ్మెల్యే టికెట్ ఎవరికో..?

కోదాడ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌లో ఎమ్మెల్యే టికెట్ పై జోరుగా చర్చ సాగుతోంది. ఎమ్మెల్యే టికెట్ రేసులో నలుగురైదుగురిపేర్లు వినిపిస్తున్నాయి. రోజుకొక పేరు తెరమీదకి రావడంతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు.



- తెరపైకి రోజుకొకపేరు
- ఎమ్మెల్యే టికెట్ పై సర్వత్రా చర్చ
- అయోమయంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ- కోదాడరూరల్

కోదాడలో ఎమ్మెల్యే టికెట్ బీఆర్‌ఎస్ తరుపున ఎవరికి ఇస్తారన్నదానిపై ప్రతి ఒక్కరూ చర్చించుకుంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గంలో పేద ప్రజల కోసం చెక్కుల పంపిణీ, అభివృద్ధి కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు. . ఎటువంటి శుభకార్యానికైనా ధనిక పేద చూడకుండా వెళ్లడం అందుబాటులో ఉంటున్నారు. 33కేవీ విద్యుత్ లైన్‌ను మార్చడం వంటి పనులు ఆయనకు కలిసివచ్చే అంశాలు. కానీ బీఆర్‌ఎస్ లోనే గ్రూపుల పోరు ఉండడంతో . ఎమ్మెల్యేకి తప్ప ఎవరికైనా సహకరిస్తామని బాహాటంగా చెప్పడంతో ఈ చర్చ మరింతగా బలాన్ని చేకూరుస్తున్నది. అంతేకాకుండా దళిత బంధులో జరిగిన అవినీతి, ప్రభుత్వాసుపత్రి 100 పడకలుగా అభివృద్ధి చేయలేకపోవడం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అంతేకాకుండా సాండ్, ల్యాండ్, మైన్స్‌లలో అవినీతికి పాల్పడినట్టు చర్చించుకుంటున్నారు. ఇవన్నీ ఎమ్మెల్యేకు గుదిబండల మారాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

తెరపైకి కొత్తపేర్లు

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు ఉన్న వ్యతిరేకతతో తెరపైకి కొత్త పేర్లు వినిపిస్తున్నాయి. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, జెడ్పీటీసీ చైర్‌పర్సన్ భర్త గుజ్జా యుగంధర్ రావు, ఎన్‌ఆర్‌ఐ జలగం సుధీర్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త వనపర్తి లక్ష్మీనారాయణ పేర్లు వస్తున్నాయి. వీరితోపాటు మరికొంతమంది ఎమ్మెల్యే టికెట్ కోసం రేసులో ఉన్నట్లు పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మాత్రం బాహాటంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడ్డాడని కచ్చితంగా టికెట్ వస్తుందని ధీమాగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వార్త విపరీతంగా చక్కర్లు కొట్టడంతో అసలు ఏం జరుగుతుందో నియోజకవర్గంలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఆ వార్తను వారు ఖండించినా కూడా.. ఉత్తమ్ దంపతులు బీఆర్‌ఎస్‌లోకి వస్తే ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరిస్థితి ఏంటన్న ప్రశ్న కూడా పెద్ద ప్రశ్నలా మారిందని పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తి ఉత్తమ్‌కు సన్నిహితులు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో చర్చలు జరిపించినట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పట్టణంలోని వార్డుల వారీగా, గ్రామాల వారీగా తమ వర్గాన్ని పిలిపించుకుని సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు. అంతేకాకుండా ఇటీవల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 'మీకే కాదు మాకు ఐదు సంవత్సరాలకు ఒకసారి పరీక్షలు జరుగుతాయని ప్రస్తుతం పరీక్షలకు సన్నద్ధం అవుతున్నామని' హాట్ కామెంట్స్ చేశారు. రైతు వేదికలో జరుగుతున్న సమావేశాలలో ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఆ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు అర్థమవుతుందని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఎమ్మెల్యే వ్యతిరేక గ్రూపువారు ఇటీవల జరిగిన జగదీశ్‌రెడ్డి రెడ్డి జన్మదిన వేడుకల్లో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు టికెట్ ఇస్తే తాము సహకరించబోమని ఖరాకండిగా చెప్పారు. ఇదే విషయాన్ని మంత్రి జగదీశ్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు వారు తెలిపారు. మాలో ఎవరికీ వచ్చినా పని చేస్తామని వారిని గెలిపించుకుంటామని బాహాటంగా చెప్పడంతో ఆ కామెంట్స్ నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారాయి.ఎమ్మెల్యే టికెట్ కోసం ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. ఈసారి కోదాడ రాజకీయాలు రసవత్తరంగా మారుతాయని, ఏదేమైనాగాని చివరి నిమిషం వరకు ఆగాల్సిందే అని పలువురు నాయకులు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

- కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మిక సంఘాల చేస్తున్న పోరాటంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులు కాలరాస్తుందని విమర్శించారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం 26వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం కార్మిక హక్కులపై దాడి అధిక ధరలు నిరుద్యోగం ప్రజలందరి సమస్యలపైన 11 కేంద్ర కార్మిక సంఘాలు ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సేవ్ ఇండియా నినాదంతో జిల్లా కలెక్టరేట్ల ముందు, ఆగస్టు 10న ఆర్డీవో కేంద్రాలలో నిర్వహించే ధర్నాలలో కార్మిక వర్గం పాల్గొనాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. సమ్మెల పట్ల మొండి వైఖరి విడనాడాలని హెచ్చరించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఐకెపి వివో ఏ, ఆశ వర్కర్స్ ,మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ స్వీపర్ల్, కాంట్రాక్టు ఉద్యోగులు వివిధ రకాల సమస్యలపై ఆందోళనలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోరాటం చేస్తున్న కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందని తెలిపారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదయ్య, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నారబోయిన శ్రీనివాస్, మల్లు గౌతమ్ రెడ్డి, కానుగు లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పెంజెర్ల సైదులు, కరిమున్నిసా బేగం, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, దయానంద్, భీమగాని గణేష్, సలివొజు సైదాచారి, పరికుప్పల ముత్యాలు, సాగర్ల యాదయ్య, సుందరయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మహేంద్ర యువసేన ద్వారా ప్రజలకు మరింత చేరువ

- రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత , డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మహేంద్ర యువసేన ద్వారా ఆలేరు నియోజకవర్గం ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు, గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం షాదీ ఖానా (వైయస్సార్ గార్డెన్లో) మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో డ్రైవింగ్ అర్హత కోసం, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత నిరంతరం తమ మేధాశక్తిని పెంపొందించు కోవాలని, అన్ని రంగాల్లో పోటీ తత్వాన్ని అలవర్చుకొని తమ లక్ష్య సాధనకై ముందుకు సాగాలన్నారు.క్రీడా, సామాజిక, సాంస్కృతిక మరియు అనేక రంగాల్లో యువత రాణించేలా మహేంద్ర యువసేన పనిచేస్తుందన్నారు. 18 సంవత్సరాలు ఎండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సులు పొంది సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డ్రైవింగ్ లైసెన్సులు పొందేందుకు అర్హత పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నార్మల్ మదర్‌డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, ముటకొండూరు జెడ్పీటిసి పళ్ళ వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, మార్కెట్ డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేష్ , నియోజకవర్గ నాయకులు గడ్డమీది రవీందర్ , గదపాక నాగరాజు, ఆడెపు బాలస్వామి, జల్లి నరసింహులు, ముస్తఫా, ఆర్. నరసింహులు, జూకంటి. వెంకటేష్,మోర్తాల రమణారెడ్డి, ముదిగొండ. శ్రీకాంత్, దయ్యాల సంపత్ వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన 300 టన్నుల చేపలు

- జలదిగ్బంధమైన నాగారం మండలం పస్తాల గ్రామం
- భూదాన్‌పోచంపల్లి మండలంలో 32 ఎకరాల్లో పంట నష్టం
- కోదాడలో కూలిన ఇల్లు



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో వాగులు, కుంటలు, చెరువులు పొంగి పొర్లుతుండడంతో సుమారు 300 టన్నుల చేపలు కొట్టుకపోతున్నాయి. జిల్లాలోని మల్లె పెళ్లి ఊర చెరువు కట్ట తెగి పోవడంతో నుండి 150 టన్నులు, అలుగులు వెళ్లడంతో లోతుకుంట ఊర చెరువు నుండి 60 టన్నులు అడ్డగూడూరు వెల్దేవి గ్రామానికి చెందిన చేతరాయి చెరువు నుండి 25 టన్నులు కొరటికల్ నల్లచెరువు నుండి 20 టన్నుల చేపలు కొట్టుకపోయాయి. ఇవేకాక భువనగిరి పట్టణం తీయని చెరువు యాదినేని చెరువు అమ్మ కుంట, భైరవకుంట, వలిగొండ మండలం ,యాదగిరి గుట్ట, రాజాపేట, అడ్డగూడూరు చెరువులో పొంగిపొర్లుతున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మత్స సంపద కొట్టుకుపోయాయి. ఈ చేపలు రోడ్ల మీదకి కాలువల మీదికి వచ్చాయి. ప్రజలు వీటిని పెద్ద ఎత్తున పట్టుకుంటున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా చెరువులలో చేపలు ఐదు కిలోల నుండి 20 కిలోల వరకు పెరిగాయి.ఆ చేపలను పట్టుకొని భువనగిరి పాత బస్టాండ్ చేపల మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి కట్ చేయించుకుంటున్నారు. చేపల మార్కెట్ అంతా ప్రజలతో కిటకిటలాడుతుంది.

లబోదిబోమంటున్న మత్స్యకారులు

ప్రభుత్వ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం సొసైటీలకు చెందిన చెరువుల నుండి 2505 టన్నుల చేపలు కొట్టుకపోయాయి . ఈ నష్టంమరింత తీవ్రత ఉంటుంది. నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ డిమాండ్ చేశారు. చెరువుల గండ్లు పూడ్చాలని కోరారు. తిరిగి చేప పిల్లలను ఉచితంగా అందించాలని కోరారు.



నాగారారం

నాగారం : వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పస్తాల గ్రామం జలదిగ్బంధమైందని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు అన్నారు మండలపరిధిలోని పస్తాలలో వర్షపు నీటికి ముంపుకు గురైన ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడుతూ పస్తాల గ్రామం చుట్టూ మూడు ప్రధాన రహదారులలో గ్రామం నుండి తుంగతుర్తి నాగారం వెళ్లే ప్రధాన రహదారి మీదగా వరద వస్తుండగా అటు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.వర్షాలు వచ్చే సమయంలో ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందన్నారు.బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఐదేళ్ల కింద ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు,సర్పంచ్‌కు చెప్పినా పట్టించుకోలేదన్నారు. దాని ఫలితంగా మోడల్‌స్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు, ప్రయాణికులకు అంతరాయం కలుగుతుందన్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామం నుండి గుండెపూరి మీదుగా తిరుమలగిరి వెళ్లే రహదారి కూడా వర్షపు నీటితో నిండిపోయిందని సూచించారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



నార్కట్‌పల్లి

చెట్టుకూలి రాకపోకలకు అంతరాయం

మండలపరిధిలోని ఫణిగిరి ఎక్స్‌రోడ్ నుండి వయా శాంతినగర్ మీదుగా తుంగతుర్తికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న భారీ వర్షాలకు చెట్టు కూలి అమాంతం రోడ్డుపై పడడంతో వచ్చే పోయే ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పడిన చెట్టును తొలగించి ప్రయాణికులు కోరుతున్నారు.

అకాల వర్షానికి కూలిన ఇండ్లు

కోదాడరూరల్ :ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పట్టణంలోని 34 వ వార్డులో నివాసం ఉంటున్న సోమపంగు సామ్రాజ్యం ఇంటి పైకప్పు గురువారం అర్ధరాత్రి కూలింది.శిథిలావస్థలో ఉండి పాత ఇల్లు కావడంతో వర్షానికి నాని ప్రమాదకరంగా ఉండటం ఆ గదిలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ 34వ వార్డు ఇన్‌చార్జి గంధం పాండు రెవెన్యూ అధికారులకు వెంటనే సమాచారం అందించారు.బాధిత ఇంటిని ఆర్‌ఐ నగేష్ పరిశీలించి పంచనామా చేశారు. నివేదికను ప్రభుత్వానికి పంపించి వీలైనంత తొందరలో పరిహారం అందే విధంగా చూస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షులు చీమశ్రీను, మాజీ వార్డుసభ్యులు కుడుముల చిన్నవెంకయ్య, మాజీ ఎంపీటీసీ కాసర్ల సత్యవతి, కలకొండ గోపయ్య కర్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పొంగుతున్న నీటి ...ప్రవాహం..
మూసి...జలకల..

నార్కట్‌పల్లి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ, అతి భారీ వర్షాలతో ఉప్పొంగుతున్న మూసి ప్రవాహంతో మండల పరిధిలోని చిన్నతమ్ముళగూడెం గ్రామంలో ఉన్న చెరువు అలుగుబోస్తూ రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తుంది. అదేవిధంగా అమ్మనబోలు గ్రామంలో మూసీ నది ఇతర ప్రాంతం నుంచి వచ్చే వరద నీటితో అమ్మనుబోలు గ్రామంలో జలాశయం నిండుకుండలా దర్శనమిస్తుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పులి సైదులుగౌడ్, మండల యంత్రాంగం కోరుతున్నారు.

వర్షాల వల్ల 32 ఎకరాలలో పంట నష్టం



కోదాదరూరల్

భూదాన్ పోచంపల్లి : వర్షాలకు మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో సుమారు 32 ఎకరాల వరి పంట నష్టం వాటినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి ఎజాస్ అలీ ఖాన్ శుక్రవారం తెలిపారు. పురపాలకకేంద్రంలో 30 ఎకరాలు ,పిల్లాయిపల్లి గ్రామంలో రెండు ఎకరాలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

నూతన కలెక్టర్‌కు పుస్తకం బహుమతి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా నూతన కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌ను రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి 'కదువులం మణిదలం' అనే పుస్తకాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో వృత్తాసాలు లేకుండా భారత రాజ్యాంగం ప్రకారం సామాజిక న్యాయ సాధన కోసం, సామాజిక చైతన్యం కొరకు అందరిని ఈ కదువులం మణిదలం పుస్తకంలో పేర్కొన్నారని, దీనికి తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇచ్చినట్లు ఆయన వివరించారు.



అంబేద్కర్, సఖీ భవనాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ - భువనగిరి


పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న అంబేద్కర్,సఖీభవనాలను కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం తనిఖీ చేశారు. భవనాలను నిర్మిస్తున్న సంబందిత కాంట్రాక్టర్లు ఒక నెలలో పూర్తి చేసే విధంగా సంబంధిత ఏఈపి ఆర్, డిఈ పిఆర్‌లను ఆదేశించారు. ఆమె వెంటజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి, గిరిదర్ ఉన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ
2
శనివారం 29 జులై 2023

నార్కట్‌పల్లి జూనియర్ కాలేజీ విద్యార్థులకు హాస్టల్ మంజూరు

●ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి జూనియర్ కాలేజి విద్యార్థులకు హాస్టల్‌ను మంజూరు చేయించినట్టు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పాటైన జూనియర్ కాలేజి విద్యార్థుల సౌలభ్యం కోసం మండల కేంద్రంలో బీసీ హాస్టల్ మంజూరు చేసినట్టు తెలిపారు. బీసీ విద్యార్థులతో పాటు ఎస్సీ, ఓసీ విద్యార్థులకు కూడా రిజర్వేషన్ల వారీగా సీట్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. సోమవారం నుండి దరఖాస్తుల స్వీకరణ నిర్వహిస్తున్నారని, మండల పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజును జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

లైంగికదాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

●సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీశైలం

నవతెలంగాణ-చండూర్

మణిపూర్‌లోని కాంగ్ ఫోక్సి జిల్లాలలో కుకి తెగకు చెందిన ఇద్దరూ ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మణిపూర్‌లో మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి, ఆ మహిళా



కుటుంబ సభ్యులను హత్య చేసిన ఘటనపై నోరెత్తని ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గు లేకుండా ఇలాగే ఉంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించిందన్నారు. ఆదివాసి మహిళాగా ఉన్న రాష్ట్రపతి మాత్రం ఏమాత్రం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్ ఫోక్సిలో మహిళలపై అమానుషకాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నకిరేకల్

జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నియోజకవర్గానికి సంబంధించిన ఆర్వో కార్యాలయ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద రద్దీ ఎక్కువగా ఉన్నందున ఖాతాదారులను క్యూలో ఉంచకుండా ఏటీఎం కార్డులను జారీ చేసి సులభతరం చేయాలని పోస్టల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, నల్లగొండ రెవిన్యూ డివిజనల్ అధికారి రవి, తహసీల్దార్లు ప్రసాద్, మధుసూధన్, ఇరిగేషన్ ఇంజనీర్ స్వప్న పాల్గొన్నారు.

ఐటీ టవర్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నల్లగొండ కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని హైదరాబాద్



రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఐటీ టవర్‌ను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణం జరుగుతున్న తీరును అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నోటీసులు వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో, కేజీబీవీలో, మోడల్ స్కూల్స్‌లోకి డీఈఓ అనుమతి లేకుండా బయట వ్యక్తులు లోపలికి రావడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికీ యూనిఫామ్, ఆశ్రమ పాఠశాలలో, కేజీబీవీలు పాఠ్యపుస్తకాలు రాలేదని, మధ్యాహ్నం భోజనం నిధులు లేవు, టీచర్ పోస్టులు భర్తీ లేదు,ఇన్ని సమస్యలు ఉంటే పరిష్కారం చేయకుండా సమస్యలు గురించి తెలుసు



కొని పోరాడేవారిని రావోద్దని ఆంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. విద్యాశాఖ ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్, ఆంజనేయులు, అశోక్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ

నవతెలంగాణ-నాంపల్లి

ఒక ఉపాధ్యాయ సంఘానికి కొమ్ముకాస్తున్న మండల విద్యాధికారిపైన చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. నాంపల్లి మండలంలోని గట్ల మల్లేపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయురాలను నిబంధనలకు విరుద్ధంగా, జిల్లా అధికారుల ఉత్తర్వులు లేకుండా మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలానికి డిప్యూటేషన్‌పై పంపించడం ఏమిటని ప్రశ్నించారు. మండల విద్యాశాఖలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అన్ని పరిణామాలను మండల విద్యాధికారి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అక్రమంగా అవసరం లేకున్నా వేరే పాఠశాలకు వెళ్లే వారిపైన వాటిని ప్రోత్సహించే అధికారులపైన చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ కోరుతుందని తెలిపారు.

పోడు పట్టాల పంపిణీలో తెలంగాణ ఆదర్శం

●ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

పోడు పట్టాలు పంపిణీ చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోడుభూముల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల ఏండ్లనాటి కల నెరవేర్చిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. గిరిజన హితమే సర్కారు అభిమతం అని తెలిపారు. పోడు పట్టాలతో పాటు రైతు బంధు, రైతు బీమా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు,



రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, అర్వపల్లి నర్సింహ, వేముల రాజు, వాడిత్య బాలు, వంకునవత్ నాగు, ఎర్ర యాదగిరి, రమావత్ చందు, శ్రీనివాస్‌యాదవ్, బొడ్డుపల్లి కృష్ణ, జటవత్ స్వామినాయక్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చండూరు



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గట్టుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేష్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, బొమ్మరబోయిన పుష్పలత, బరిగెల దాసు, కిన్నెర అబ్బయ్య, వెంకటమ్మ, పద్మ, పి.చంద్రయ్య, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్, బిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

డప్పు కొట్టి, బిక్షాటనతో జీపీ కార్మికుల నిరసన

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేసి కనీస వేతనం 19 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. మండలంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి పట్టణంలోని పురవీధుల్లో డప్పు కొడుతూ బిక్షాటన చేస్తూ ఊరేగింపుగా తిరుగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.నరసింహ, నార్కట్‌పల్లి



మండల అధ్యక్షులు మంద ఎల్లయ్య, సీఐటీయూ నాయకులు ఎండీ.గౌసుద్దీన్, సారయ్య, శివ, శంకరప్ప, గోసుల వెంకటేశం, చిక్కుల రమేషు, దండు లింగయ్య, లింగాల నరసమ్మ, యాదమ్మ, మంద పరశురాం గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మర్రిగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమ్మెలో మండల అధ్యక్ష కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు ఊరి పక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, ఊరి పక్క వెంకటయ్య, జిల్లా అమృత, లప్పంగి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతన కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌ను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా విద్యాధికారి బీ.బిక్షపతి, టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు ఎం.మురళయ్య, గేర నర్సింహ, పగిడిపాటి నర్సింహ, ఎరనాగుల సైదులు, నాగ దుర్గాప్రసాద్, చింతపల్లి రవి,



కే.రమణ, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసినా రానున్నది కాంగ్రెసే

●రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రసన్నరాజ్

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అంతకుముందు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేతెపల్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపాటి



శ్రీనివాస్‌యాదవ్, మాజీ డీసీసీ కార్యదర్శి యనాల శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు బొంబాయి శ్రీను, వంటేపాక కిరణ్, యాతకుల శ్రీను, బొజ్జ వైకుంఠ శ్రీనివాస్, కొత్తపల్లి సైదులు, పులిజాల నరేష్, వంటేపాక యాదగిరి, నంద్యాల నర్సింహారెడ్డి, ఇరుగు రవి, సైకం నాగబాబు, గద్దపాటి నగేష్ పాల్గొన్నారు.

పెర్టిలైజర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దామరచర్ల



మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో దామరచర్లలో ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ షాపును శుక్రవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకి నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డీ.నారాయణ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ బైరం సంపత్, వైస్ చైర్మెన్ కే.వీరకోటిరెడ్డి, యూసుఫ్, పెద్ద కోటిరెడ్డి, డీఆర్డీవో పీడీ కాళిందిని, ఎంపీడీఓ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని వార్డ్ నెంబర్ 48 లో శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహం నుండి శివాజీ నగర్ సర్కిల్, అక్కడి నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వరకు నిర్వహించిన (ఎన్సీఏపీ) నేషనల్ క్లీన్ హెయిర్ ప్రోగ్రాం 70 లక్ష నిధులను ద్వారా నిర్వహించిన డ్రెయిన్ పనులను మున్సిపల్ కమిషనర్ రమణాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీ కాలనీ పార్కు అభివృద్ధికి 15 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ కేవి. రమణచారి కోరారు. హరిత శుక్రవారం కార్యక్రమాన్ని



వార్డ్ కౌన్సిలర్, కాలనీ ప్రజలతో ఎన్జీ కాలనీ పార్క్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ యామ కవిత దయాకర్, ఏసిపి నాగిరెడ్డి, మున్సిపల్ డిఈ అశోక్, వెంకన్న, మున్సిపల్ ఏఈ దిలీప్, రవీందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగరాజ్, హరితహారం, సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి

నవతెలంగాణ-నకిరేకల్



యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన టీ స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యాలప్పురెడ్డి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్ మట్టిపల్లి కవితవీరు పాల్గొన్నారు.

ఐఐటీ విద్యార్థికి అభినందన

నవతెలంగాణ-మిర్యాలగూడ



దామరచర్ల మండలం బెట్టతండ గ్రామానికి చెందిన లావూరి బాలాజీ ఐఐటీ పరీక్షలో జాతీయ స్థాయిలో గిరిజన కేటగిరీలో 696 ర్యాంక్ సాధించి ఐఐటీ జమ్మూలో కంప్యూటర్ సైన్స్ సీట్ సాధించగా శుక్రవారం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడంబై రామానుజాచార్యులు అభినందించారు. పేద తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదవి ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు. బాలాజీకి మంచి భవిష్యత్ ఉందని ఆయన చదవుకు తన వంతు సహాయం చేసి కోర్స్ పూర్తికి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మలోత్ దశరథ్‌నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాలివ్వాలని జర్నలిస్టుల నిరసన



నవతెలంగాణ-మిర్యాలగూడ

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మిర్యాలగూడ జర్నలిస్టులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలోని తహశీల్దార్ ఛాంబర్ ముందు నేలపై కూర్చొని నిరసన తెలిపారు. ఇండ్ల స్థలాల విషయంలో అనేక ఇబ్బందులు వస్తున్నాయని, పరిష్కరించి పట్టాలు ఇవ్వాలని పలుమార్లు కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ భూమిని క్లీన్ చేసుకున్నమని దానిపై కొందరు కబ్జాదారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వపరంగా వారికి ఎలాంటి అధికారాలు లేకున్నప్పటికీ కబ్జా నుండి తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పట్టాల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడి అర్హులైన జర్నలిస్టులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు బంజారా ఉద్యోగాల సంఘం జిల్లా అధ్యక్షులు దశరథ్‌నాయక్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హమీదోద్దీన్, ఆయూబ్, జీ.వెంకన్న, మహేష్, అస్లాం, ఖాజా నజిమోద్దీన్, నరేందర్రెడ్డి, మంద సైదులు, వంశీ, మహేష్, నాగరాజు, నాగచారి, వేణు, భాస్కర్, రామకృష్ణ, అరుణ్, నాగభూషణం, సతీష్, జయరాజు, ఉమ మహేశ్వర్, ప్రసాద్, వీరబాబు, నగేష్, బంటు సైదులు, కే.నర్సింహ,వినయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర

●వ్యక్తిగతమా... బీజేపీ విధానమా చెప్పాలి

●ఆల్ ఇండియా బంజారా సంక్షేమ సంఘం

రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్


నవతెలంగాణ-మిర్యాలగూడ



గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు ఎంపీ సోయం బాబురావు కుట్ర చేస్తున్నాడని ఆల్ ఇండియా బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ట్రైకా చైర్మెన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సోయం బాబురావు చెప్పడం సరైనది కాదన్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని, లంబాడీలు ఆదివాసుల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎస్టీ జాబితా నుండి గిరిజనులను తొలగించాలని చెప్పడం సోయం బాబురావు వ్యక్తిగత అభిప్రాయమా లేదా బీజేపీ విధానమా చెప్పాలని డిమాండ్ చేశారు. సోయం బాబురావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను ప్రకటించారు. ఆదివాసులు ఉన్న జిల్లాలలో ఇప్పటికే నాలుగు ఐటీడీఏలు ఏర్పాటు చేశారని దాని ద్వారా ఆదివాసులు ఎంతో లబ్ది పొందుతున్నారని చెప్పారు. ఇప్పుడిప్పుడే గిరిజనులు అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్ తొలగించే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిబాబునాయక్, బిక్షానాయక్, భాషానాయక్, శ్రీహరి నాయక్, గిరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

'దైద రవీందర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలి'

నవతెలంగాణ-చిట్యాల



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దైద రవీందర్‌ను ప్రకటించాలని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగస్వామి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో దైద రవీందర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించాలని కోరుతూ వివిధ గ్రామశాఖ కమిటీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, బోయపల్లి వెంకన్నగౌడ్, నాగంపల్లి కిషోర్, చెరుకు సైదులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వస్తున్న యువకుడు, విద్యావంతుడు అయినా దైద రవీందర్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రకటించి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వనిపాకల మాజీ సర్పంచ్ కట్టంగూరి మల్లేష్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, వార్డు మెంబర్లు నాగేష్, శ్రీను, ఉపాధ్యక్షులు మహేష్, రాజు, శ్రవణ్, అశోక్, ఉమర్, కొండ శేఖర్, కేకే చారీ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సింహగర్జన సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చండూరు



ఆగస్ట్ 6 న నల్లగొండలోని చిన్న వెంకరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీసీ సింహ గర్జన సభను మునుగోడు నియోజకవర్గ ప్రజలంతా ఏకమై, అన్ని కులాల బీసీ నాయకులు హాజరై సభను జయప్రదం చేయాలని బీసీ సంఘం నాయకులు, మండల సర్పంచల ఫోరం మండల అధ్యక్షుడు ముడిగే ఎర్రన్న యాదవ్ కోరారు. గురువారం కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీల టికెట్లు బీసీలకే ఇవ్వాలని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి కట్ల జగన్నాథంగౌడ్, బీసీ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మాల్గా యాదయ్య, గణేశాచారి, వెంకన్న, ఇంద్రయ్య, భగవతాచారి, నిమ్మల దశరథ, బోడ రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామంలో పలు బాధిత కుటుంబాలను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు బచుపల్లి గంగాధరరావు పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి వెంకన్న అకాల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వార్డు సభ్యులు రాములు, జానయ్యలను పరామర్శించారు. ఆయన వెంట బీజీఆర్ సైన్యం ప్రతినిధులు ఉన్నారు.



మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి


●ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మిషన్ భగీరదలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, బీఆర్‌టీయూ డివిజన్ కార్యదర్శి అవుటా రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం నల్లగొండ ఎస్ఈ కార్యాలయం ముందు జరుగుతున్న మిషన్ భగీరథ కార్మికుల ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలలో వారు పాల్గొని మాట్లాడారు. మిషన్ భగీరథలో కనీస వేతన చట్టాలు ఎక్కడ అమలు చేయట్లేదని పీఫ్, ఈఎస్ఐ కూడా సక్రమంగా అమలు చేయట్లేదు అని ఆరోపించారు. పెరుగుతున్న ధరలతో కుటుంబ పోషణ కష్టమై అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మెన్ జే. శ్రీనివాస్, కో చైర్మెన్లు టీ. కృష్ణ, బీ.వెంకటేశం, కార్యదర్శులు ఎండీ. జానీ, ఎన్.శ్రీను,కే. సైదులు, సంజీవరెడ్డి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వీ.లెనిన్, లక్ష్మమ్మ, యాదమ్మ, సైదులు, శంకర్, రఫీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మించాలని నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



యుద్ధ ప్రాతిపదికన డాంబర్ రోడ్ నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం తడకమల్ల బైపాస్ వద్ద నిరసన తెలిపారు. బైపాస్ నుండి తాళ్లగడ్డ బంధం వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నదని తెలిపారు. ఈ ప్రాంతంలో 20 సెంటర్లలో రోడ్డు గుంతలుగా ఏర్పడ్డాయని ఆ గుంతలు పూడ్చడానికి డాంబర్ రోడ్డు మొత్తం పెగిలించి దాని మీద నుండి దువ్వ, కంకర పోశారని , కనీసం రోడ్డుకు నీళ్ల కూడా పోయలేదన్నారు. ఆ గుంతల నుండి ఆటోలు, ద్విచక్ర వాహనాలు పోవాలన్నా, పాదాచార్యులు నడవాలన్నా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే గుత్తేదారు ప్రజలు పడుతున్న బాధలను గమనించి యుద్ధ ప్రాతిపదిక పైన డాంబర్ రోడ్డు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గువ్వల శేఖర్, కొంపెల్లి శేఖర్, జానపాటి శీను, నక్క వెంకన్న, పర్సనబోయిన సైదులు, అంజయ్య, రామలింగం, వీరస్వామి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భారీ వర్షాలతో నీటమునిగిన వరద బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తక్షణ సహాయంగా 20 వేల రూపాయలు చెల్లించి, సురక్షిత ప్రాంతాలకు తరలించి వసతి, సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. వరద ప్రమాదంలో మరణించిన కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, పూర్తిగా నష్టపోయిన వారికి 2లక్షల రూపాయలు, డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వాలని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-అనంతగిరి

మండలపరిధిలోని కొత్తగూడెం, గోండ్రియాల, శాంతినగర్, మొగలైకోట, కిష్టాపురం, పాలారం, చనుపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు.శుక్రవారం మండలంలోని గొంద్రియాల గ్రామంలో పాలేరు వాగును ఆయన తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపీడీఓ విజయతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరువాగును సందర్శించిన రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులను అక్కడే ఉండాలని ఆదేశించారు.అనంతరం పాలేరుకు నీటి ఉధృతి తగ్గాలని పసుపుకుంకుమలతో గంగమ్మ తల్లికి శాంతి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెల్లూరి లీలావతిబాబు,కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు చెల్లించడం పట్ల హర్షం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇతర రాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో చదివే బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఫీజు చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించడం పట్ల ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.సీఎం కేసీఆర్ ప్రకటన పట్ల రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు.దేశంలోని ఐఐటీలు. సెంట్రల్‌వర్సిటీలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన ప్రతిభావంతులైన బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విదేశాల్లో చదివే బీసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌తో పాటు రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిస్థాయిలో చెల్లించడం జరుగుతుందన్నారు.



భిక్షాటన చేసి నిరసన తెలిపిన దళితబంధు లబ్దిదారులు

- అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన
- అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో దళితబంధు పథకంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ దళితబంధు లబ్దిదారులు శుక్రవారం పట్టణంలో ప్లకార్డులు పట్టుకొని భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం క్రాస్ రోడ్ నుండి భిక్షాటన చేసుకుంటూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైపు వస్తున్న క్రమంలో విషయం తెలుసుకున్న టౌన్ సీఐ రాము సిబ్బందితో అడ్డుకున్నారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్దకు వెళ్లగా అక్కడా పోలీసులు అడ్డుకోవడంతో కార్యాలయం ముందు తమ నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దళితబంధులో జరిగిన అవినీతి గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాస్థాయి అధికారులు సమగ్ర విచారణ చేయాలని ఆదేశించినా ఫలితం శూన్యమన్నారు.విచారణ పేరుతో రోజులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయం చేయాలని నిరసనగా పట్టణంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశామన్నారు.పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళితబంధు బాధితులు తదితరులు పాల్గొన్నారు.



మందులు అందుబాటులో ఉంచుకోవాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-అర్వపల్లి

పల్లె దవాఖానలో వర్షాకాలపు సీజన్ కాబట్టి గ్రామాల్లో ప్రజలు పాము తేలుకాటుకు ఎక్కువ గురవుతారని, ఈ మందులతో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు.అంతకుముందు ఆయన మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను సందర్శించారు. రికార్డులను పరిశీలించి మాట్లాడారు.వైద్యశాల సిబ్బంది అంతా సమయపాలన పాటించాలని ఆదేశించారు.వర్షాకాలపు సీజన్ కాబట్టి ప్రజలకు వ్యాధులకు లోనవుతారన్నారు.గ్రామాల్లో ప్రజలకు పారిశుద్యంపై అవగాహన కల్పించాలన్నారు.అందుబాటులో ఉండేటట్లు చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి హర్షద్, సీహెచ్ఓ ఎల్.చరణ్, డాక్టర్. నగేష్, వైద్యసిబ్బంది కె.వీరయ్య, సైదమ్మ, శకుంతల, ఆశాలు పాల్గొన్నారు.



నెల్లుట్ల సోమయ్య మృతి కుటుంబానికి తీరనిలోటు

నవతెలంగాణ-మద్దిరాల

నెల్లుట్ల సోమయ్య మృతి వారి కుటుంబానికి తీరనిలోటని గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మందుల సామేల్ అన్నారు.శుక్రవారం సోమయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈసందర్భంగా ఆయన సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట డాక్టర్ శ్రీను,తదితరులు ఉన్నారు.



బీమారం బ్రిడ్జిని సందర్శించిన డీఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని వెదురువారిగూడెం సమీపంలో గల బీమారం బ్రిడ్జిని శుక్రవారం డీఎస్పీ నాగభూషణం సందర్శించి మాట్లాడారు.మూసీనది నుంచి భారీగా వరద నీరు దిగువకు వదలడంతో బీమారం బ్రిడ్జి పైనుంచి నీరు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుందని, వాహనాల రాకపోకలను పకడ్బందీగా నియంత్రించాలన్నారు.లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్రిడ్జిపై వరద నీరు తగ్గేంతవరకు వాహనదారులు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు.సమీప గ్రామాల్లో ప్రజలు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అశోక్‌రెడ్డి, రూరల్ ఎస్సైసాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయానికి చేయూత

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల సౌకర్యార్థం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ వారు సీలింగ్ ఫ్యాన్లు, మినరల్ వాటర్‌కూలర్ వంటి మౌలిక వసతులు కల్పించడం అభినందనీయమని గ్రంథాలయ చైర్మెన్ షేక్. రహీం అన్నారు.శుక్రవారం పట్టణంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.దాతలు ముందుకొచ్చి గ్రంథాలయానికి చేయూతను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం గ్రంథాలయానికి చేయూతను అందించిన దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టుఅధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, చారుగండ్ల రాజశేఖర్,బడుగుల సైదులు, సాంబశివరావు, పైడిమర్రి రామారావు,పందిరిసత్యనారాయణ, వెంపటి ప్రసాద్,శేషుకుమార్,శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధితో హుజూర్‌నగర్ రూపురేఖలు మార్చాం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీ పరిధిలో నూతన రోడ్లు నిర్మాణం డ్రైన్లు,ఎల్‌ఈడీ లైట్లు మున్సిపాలిటీకిట్రాక్టర్ల కొనుగోలు కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ హుజూర్‌నగర్ పట్టణ రూపురేఖలను మార్చామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణ వేదిక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మూడేండ్లలో రూ.100కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.అన్ని వార్డులలో నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచామన్నారు.స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో రూ.6 కోట్లతో నూతన వెజిటేబుల్ మార్కెట్ నిర్మాణం చేపట్టామని తెలిపారు.ముత్యాలమ్మ గుడి దగ్గర ఉన్న ఊరచెరువును ట్యాంక్‌బండ్‌గా ఏర్పాటుచేసి సుందరీకరిస్తున్నామన్నారు.త్వరలో పూర్తవుతాయన్నారు.దీనిలో బోటు సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు.మున్సిపాలిటీకి నూతనంగా జేసీబీ, ట్రాక్టర్ చెత్తసేకరణ, ఆటోలు, వైకుంఠధామం తదితర సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. రూ.1.20కోట్లతో డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేశామన్నారు.హుజూర్‌నగర్ పట్టణంలో ఆర్డీఓ ఆఫీస్ ఏర్పాటు, అంతేకాకుండా ఇటీవల ఏడీజే కోర్టు మంజూరుకు తన వంతు కృషి చేశానన్నారు.పట్టణ పరిధిలోని మాధవరాయనగూడెం ,మగ్గంనగర్ ఏరియాలో రూ.26లక్షలు వెచ్చించి బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశామన్నారు.నియోజకవర్గంలో రూ.3500 కోట్లతో మూడేండ్లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని రంగాలలో సమతుల్యంగా అభివృద్ధి చేపట్టామని చెప్పారు.ప్రజలు అభివృద్ధిని గమనించాలన్నారు.కొంతమందికి అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, ఆ విషయం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి మాట్లాడుతూ మూడేండ్లలోనే మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పనులను పూర్తి చేశామన్నారు.10786 కుటుంబాలకు ఇంటింటికి నల్లాకనెక్షన్ ఇచ్చామన్నారు.రూ.3.43 కోట్లతో వీధి వ్యాపారులకు ఒకటి, రెండు, మూడు విడతలలో పట్టణ ప్రగతిలో భాగంగా పీఎం సహాయనిధి రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించామన్నారు.5874 పెన్షన్లను మంజూరు చేశామన్నారు .పట్టణ ప్రగతి నిధుల నుండి రూ.30 లక్షలతో పట్టణంలోని ఇందిరాచౌక్ నుండి పొట్టి శ్రీరాములుసెంటర్ వరకు బార్‌క్రేడింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులను ప్రకటించిందని,తెలంగాణలో 26 మున్సిపాలిటీలు అవార్డులు సాధించగా మెరుగైన పారిశుధ్యం మెరుగైన ప్రతిభను కనబరిచినందుకు హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి 9వ ర్యాంకు



వచ్చిందన్నారు .పట్టణంలోని ప్రభుత్వ బాలల పాఠశాల వద్ద ఫుట్‌పాత్‌పై రూ.5 లక్షల వ్యయంతో 20 స్ట్రీట్ వెల్డింగ్ షాప్‌నిర్మాణం చేపట్టి పూర్తి చేశామన్నారు.దశలవారీగా అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు ,డీపీఓ యాదయ్య, 28 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పట్ల మొండివైఖరి వీడాలి

- కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

23 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హస్సేన్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మె శుక్రవారమూ కొనసాగింది.సమ్మె శిబిరం వద్ద ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.90శాతం దళిత గిరిజన,బలహీన వర్గాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.సమాన పనికి



మేళ్లచెర్వులో...

సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దుచేసి కార్మికులపై పనిభారం తగ్గించాలన్నారు.ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, సీపీఐఎంఎల్ రామచంద్రన్ వర్గం రాష్ట్ర నాయకులు బుద్ధ సత్యనారాయణ, బహుజన కమ్యూనిస్టుపార్టీ జిల్లా కార్యదర్శి చామకూరినర్సయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ నాగేందర్‌నాయక్,పట్నం జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు, ప్రజానాట్యమండలి కళాకారుడు బాదె నర్సయ్య, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మామిడి స్టాలిన్, నాయకులు దాసరి రాములు,ఎమ్మార్పీఎస్ నాయకులు చింతా వెంకన్న, న్యాయవాదుల సంఘం నాయకులు అశోక్‌కుమార్,మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గాజులనర్సయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆత్మకూర్(ఎస్) ,పెన్‌పహడ్,చివ్వెంల,సూర్యాపేట రూరల్ మండలాల అధ్యక్షులు సైదులు,రణపంగ వెంకన్న, కాంపాటి సాగర్,సైదులు నాయకులు పీటర్,రాంబాబు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారానికి 23 వరోజుకు చేరింది.ఈసందర్భంగా తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపీపీ ముడావత్ పార్వతికి వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రస్‌మియా, అధ్యక్షులు ఇంటి రవి,ఉపాధ్యక్షులు మోతిలాల్, కార్యదర్శి మైసయ్య,గుర్వారెడ్డి, దేవదానం, పిచ్చయ్య, దేవదానం, సంతోషం, విజయలక్ష్మి కోటేశ్వరి, సామ్రాజ్యం,పాండు, హమీద్ పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాగారపు పాండు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె వెంకట్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, ఎం.ముత్యాలు, వ్యవసాయకార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల: గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడడం తగదని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు.మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 23 రోజులుగా నిరసన దీక్ష కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సాగర్,కృష్ణానాయక్, రాంబాబు, శంకర్, రవి ,రాణి,రాంబాబు,శ్రీను,గోపాల్, భిక్షం, వెంకన్న, తిరుపతమ్మ,వీరమ్మ, ఐలయ్య, మంగ, పూలమ్మ, లాలి, భద్రు, రాములు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడడం తగదని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన దీక్ష సాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు,వ్యవసాయకార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, గ్రామపంచాయతీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.హసన్‌మియా, నాగరాజు, శ్రీను,రంగారెడ్డి,ఎల్లమ్మ, రత్నం, శ్రీనివాసరెడ్డి, సైదులు, రాములు, వెంకటేశ్వర్లు, నవీన్, వెంకన్న, ప్రసాద్, అంజి, ఆంజనేయులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని, సీఎం కేసీఆర్ మనస్సు కరిగి తమ సమస్యలు పరిష్కరించడం కోసం ఎల్లమ్మ తల్లి పాటలతో బోనాలు, వేపమండలతో శిగాలు ఊగుకుంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ,అధ్యక్షులు ముత్తయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, కొండల్,ఉష, స్వాతి, రామనాయుడు, రాముడు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...



హుజూర్‌నగర్‌లో...

పొంచి ఉన్న ప్రమాదం

- నవతెలంగాణ ఎఫెక్ట్
- దుర్గంధం వెదజల్లుతున్న మినీ గిరిజన గురుకులం
- అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్న సిబ్బంది
- హాస్టల్ పిల్లలు అనారోగ్యం బారిన పడే అవకాశం

నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని గిరిజన మినీ గురుకులంలో చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది పిల్లలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని, గిరిజన మినీ గురుకులం పరిసరాలు చెత్తతో నిండిపోయి అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయని, వర్షాకాలం కావడంతో చెత్త పేరుకుపోవడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది పిల్లలు అనారోగ్యాల పాడిన పడే అవకాశం ఉందని నవతెలంగాణ దినపత్రికలో శుక్రవారం ప్రచురించడం జరిగింది .వార్త ప్రచురితం కావడంతో సిబ్బంది చెత్తను తగులబెట్టారు.అదేవిధంగా తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు సుమన్ నాయక్ మినీగిరిజన గురుకులాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన గురుకులాలపై ప్రభుత్వానికి ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు.గిరిజన గురుకులాల్లోని పిల్లలకు కాంట్రాక్టర్లు నాణ్యమైన కూరగాయలను సప్లై చేసే



విధంగా చూడాలన్నారు. పిల్లలకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారం అందించాలని కోరారు.స్థానిక సిబ్బంది హాస్టల్‌కు సప్లై చేస్తున్న కూరగాయలు చూపించకుండా స్టోర్ రూంకు తాళం వేసుకోవడం ఏంటని, పిల్లలకు నాణ్యమైన కూరగాయలతో భోజనం వండి పెడుతున్నారో లేదోనని అనుమానం వ్యక్తం చేశారు.అధికారులు గిరిజన గురుకులాల్లోని విద్యార్థులు వర్షాకాలంలో అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం సిబ్బందికి తగుసూచనలు ఇవ్వాలన్నారు.గురుకులాలలోని చెత్త పేరుకుపోకుండా, రోజువారీ చెత్త రోజు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి నాయకులు రవి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల మనిషి జగదీశన్న

నవతెలంగాణ-సూర్యాపేట

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రజల మనిషిగా నిలిచిపోయారని 21వ వార్డు అధ్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ రహీం (పిల్లు) అన్నారు.శుక్రవారం స్థానిక 21 వార్డులో మంత్రి ఆదేశానుసారం ఇంటింటికి గడియారాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రజల మనిషి అభివృద్ధి ప్రధాత మంత్రి మూడోసారి హ్యాట్రిక్‌గా దిశగా శాసనసభ్యులుగా గెలిపించాలని కోరారు.గతంలో ఎన్నడు లేని అభివృద్ధిని 9 ఏండ్లకాలంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాను, పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత మంత్రికే దక్కిందన్నారు.జగదీశన్న ఇచ్చిన పుట్టిన రోజు గిఫ్ట్ అయిన గోడగడియరాలను ఇంటింటికి పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లి గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి శుక్రవారం మెహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు రూ.10 లక్షల చెక్కును గ్రామసర్పంచ్ కృష్ణవేణి నరేష్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.పరిశ్రమ పరిసర గ్రామాల పరస్పర సహకారంతో గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, మెహోమ్ జీఎం నాగేశ్వరావు, అడ్వయిజర్ జగన్నాథరావు, మైన్స్ జీఎం శ్రీనివాసరావు, రత్నం, ఏజీఎం శ్రీనివాస్, శ్రీహరి పాల్గొన్నారు.

పత్తి,వరి పంటల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో శుక్రవారం పత్తి, వరిపంటలను మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకురైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.పత్తి మొక్కల సాళ్ళ మధ్య నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.అధిక వర్షాలకు మొక్కలు పసుపు రంగులోనికి మారే అవకాశం ఉందన్నారు.దీనిని అధిగమించడానికి మొక్క వయస్సును బట్టి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలన్నారు.అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు సోకడానికి అవకాశం ఉంటుందన్నారు.దీని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండజిమ్ లీటర్ నీటికి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదుల చుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలన్నారు.అదేవిధంగా వరినాటు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే ఆ పొలాలను దమ్ము చేసి మళ్లీ స్వల్పకాలిక రకాలను ఎంచుకొని నేరుగా విత్తుకోవాలన్నారు.చల్లటి వాతావరణంలో అగ్గి తెగులు సోకే అవకాశం ఉందన్నారు.దీని నివారణకు ట్రైసైక్లోజోల్,మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అలాగే మండలంలో పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చి రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోని రైతులు ఆగస్టు 3వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.వెంకట్‌రెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, రైతులు గొలుసుల మల్లయ్య,బుడిగె సోమనారాయణ, గుగులోత్ మహేష్, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.





హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా దూళిపాల శ్రీనివాస్‌రావు, సలహాదారులుగా కామళ్ళ క్రాంతికుమార్, దుగ్గి ఉషశ్రీ, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మహేష్, ఉపాధ్యక్షులుగా దుగ్గి విజయ్, పెందుర్తి భాస్కర్, రాపోలు, నాగప్రవీణ్, కోశాధికారిగా కడియాలకిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా జట్టి తేజస్, బండి నాగేశ్వర్‌రావు, మల్లెంపల్లి శివభిక్షం, కడియాల రమేష్‌ను ఎన్నికున్నారు.ఈసందర్భంగా అధ్యక్షులు దూళిపాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మహేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో అర్హులైన జర్నలిస్టులందరికి గృహలక్ష్మీ పథకం క్రింద ఇండ్ల నిర్మాణానికి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దుగ్గి ఉషశ్రీ, కామళ్ళ క్రాంతికుమార్, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన కుంభం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు పూల బొకే అందజేసి, జిల్లా పరిస్థితులను వివరించారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విజిట్టు విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 353 మూడవ రోజుకు చేరింది . ఈ దీక్షకి చల్లూరిచిన్నపోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, బల్లనరహరి, కటకంనగేష్, కటకంశివ, శ్యామలాభాస్కర్, నెరెళ్లభద్రయ్య, కొమ్మగానిశాంతయ్య, కటకంప్రశాంత్ ,గోలికిరన్, కటకంగణేష్ ,గణపురంనర్సింహులు, లెల్లెపటిపాపిరెడ్డి, బల్లబలరాజు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 1428 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు

- ఆయిల్ ఫామ్ ఉత్పత్తులను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం
- జిల్లా ఉద్యాన శాఖ అధికారి అన్నపూర్ణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

దేశంలో ఆయిల్ ఫామ్ పంట విస్తీర్ణం గణనీయంగా పెంచడం కోసం ఆయిల్ ఫామ్ విస్తరణ పథకం ద్వారా రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు. వారికి సుస్థిరాదాయాన్ని కల్పించడం కోసం ఈ పథకాన్ని తీసుకువచ్చారు. రైతులకు స్థిరమైన ఆదాయాన్ని కల్పించడంతోపాటు మార్కెటింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వమే కల్పిస్తుంది. రైతులకు సుస్థిరాదాయాన్ని కల్పించడానికి ప్రభుత్వం 100శాతం డ్రిప్పు అనుసంధానంతో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ పనులను చేపడుతుంది. ఈ పథకంలో రైతులకు ఎకరానికి 50 వేల 918 రూపాయల రాయితీ మొక్కలకు డ్రిప్పుకు ఎరువులకు అంతర పంటల కోసం నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం అందజేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 202-2023 సంవత్సరానికి ఎకరాల విస్తీర్ణంలో 59.99 లక్షల రాయితీతో ఆయిల్ ఫామ్ విస్తరణ పథకం పనులు అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు 255 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ది పొందారు.

ఆయిల్ ఫామ్ పంట వల్ల ఉపయోగాలు

ఆయిల్ ఫామ్ పంటను ఒకసారి వేసుకుంటే 4 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వరకు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుంది. ఈ ఆయిల్ ఫామ్ పంట తక్కువ పెట్టుబడితో దివ్యకాలికంగా గరిష్టంగా 25 నుంచి 30 సంవత్సరాల వరకు కాపునిస్తుంది. చీడ,పీడల బెడద చాలా తక్కువగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు అనగా అకాల వర్షాలు, తుఫాన్ వలన నష్టపోవడం తక్కువగా ఉంటుంది. రైతులకు నెలల స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో నాలుగు నుంచి ఐదు ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను సాగు చేయవచ్చు. ఈ పంటకు నెల ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే రైతుల నుంచి డైరెక్ట్ గా కొనుగోలు చేస్తుంది. ఈ పంట ఒక సంవత్సరంలో 12 నెలల్లో ఏడు, ఎనిమిది నెలలు సీజన్ గా రైతులకు ఆదాయం వస్తుంది. నాలుగు నెలలు ఆఫ్ సీజన్ గా ఉంటుంది. ద తెలంగాణ ఆయిల్ ఫామ్ రెగ్యులేషన్ ఆఫ్ ప్రొడక్షన్ అండ్ ప్రాసెసింగ్ చట్టం 1993 ప్రకారం ఈ పంటకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తుంది. ప్రభుత్వం ఈ పంటకు నెల నెల ధర నిర్ణయించి, పంట ను కొనుగోలు చేస్తుంది. భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వం ఈ పంటపై భారీ సబ్సిడీని ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుంది. ఒక మొక్కకు పూర్తి ధర 193 రూపాయలు అయితే 173 రూపాయలకు సబ్సిడీ ఇచ్చి కేవలం 20 రూపాయలకే ఒక మొక్కను



అందిస్తుంది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సన్న చిన్న చిన్న రైతులకు 90 శాతం, ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం చెల్లిస్తుంది. జీఎస్టీ రైతులు చెల్లించాలి. ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80 శాతం సబ్సిడీ ఇచ్చి పంట సాగు చేసేలా ప్రోత్సహకం అందజేస్తుంది. ఈ పంట నిర్వాహణకు 2100 , అంతర్ పంటలకు 2100 అనగా ఒక ఎకరానికి ఒక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా 4200 అందించడంతోపాటు నాలుగు సంవత్సరాల క్రితం ఎకరానికి 16,800 ప్రభుత్వం ప్రోత్సహకం అందజేస్తుంది.ఆసక్తి గల రైతులు విద్యావన శాఖ కార్యాలయంలో ఆయిల్ ఫామ్ సాగు కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తుంది... జిల్లా ఉద్యావన పట్టు పరిశ్రమల శాఖ అధికారి అన్నపూర్ణ.... ప్రభుత్వం రైతులకు స్థిరమైన ఆదాయాన్ని ఇవ్వడం కోసం ప్రభుత్వం ఎకరానికి ఒక రైతుకు 50 వేల 918 రూపాయలు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటివరకు 2419 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లు, ఈ సంవత్సరానికి 8700 ఎకరాలలో సాగు చేయాలని టార్గెట్ ఉన్నట్లు తెలిపారు. 606 ఎకరాలలో చేసినట్లు సుమారు 500 రైతులు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు జిల్లా కార్యాలయంలో తమను సంప్రదించాలని కోరారు.

పేదలకు పట్టాలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-గుండాల

మండలంలోని గుండాల రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 168 లోని 28 ఎకరాల 23 గుంటల భూమిని గత 50 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భూ పోరాట సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండల కేంద్రంలో దళితులు 50 ఏండ్లకు పైగా 168 సర్వే నెంబర్లో ఉన్న 28 ఎకరాల23 గుంటల ప్రభుత్వ భూమిని చెట్లు,చేమలు కొట్టి,మట్టి దిబ్బలు సాపు చేసుకొని సమిష్టిగా సాగు చేసుకొని పంటలు పండిస్తున్నారన్నారు. వారందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళితులపై దాడులు హత్యలు,అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు.భూమిలేని దళితు లందరికీ మూడెకరాల భూమిని ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వకుండా తొమ్మిదేండ్లుగా ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా తప్పుకుందని విమర్శి ంచారు.పేదలకు దళితులకు భూ పంపిణీ చేసినప్పుడే ఆర్థికంగా బలపడి ఆత్మ గౌరవంతో



జీవిస్తారని,తమ కుటుంబాలను పోషించుకుంటారని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే భూ పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి,జిల్లా సహాయ కార్యదర్శి మద్దెపురం రాజులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 168 లోని 28 ఎకరాల 23 గుంటల భూమిని కొంత మంది భూస్వాములు,పక్కనున్నవారు ఆక్రమించుకున్నారన్నారు. తహశీల్దారు తక్షణం ఆ భూమి వద్దకు వెళ్లి సర్వే చేసి హద్దురాళ్లు పాతి పేదలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోతరబోయిన సత్య నారాయణ,అన్నెపర్తి నర్సమ్మ, ఇంద్రకంటి శోభ,అన్నెపర్తి అనిత,అన్నెపర్తి యాదగిరి, శ్రీహరి,ఉపేందర్, శేగంటి ఎల్లయ్య, లక్ష్మి,శంకరమ్మ, భాగ్యమ్మ, ఈదమ్మ,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

కళకళలాడిన ఆలేరు పట్టణం

- డ్రైవింగ్ లైసెన్సుల కోసం బారులు దీరినజనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం నిర్వహించగా జనంతో కళకళలాడింది. తాలూకాగా ఉన్న ఆలేరు పట్టణంలో గతంలో నిత్యం ఈ విధంగా ప్రజలతో రద్దీ ఉండేది. నిత్యం కళకళ లాడాల్సిన ఆలేరు పట్టణం 40 ఏండ్ల నుండి పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెలవెలబోతోంది. ఈ ప్రాంతంలో నీటి వనరులు లేకపోవడం, పాలకులు కల్పించకపోవడం, విద్య రంగాన్ని అభివృద్ధి పరచకపోవడం,



వైద్యరంగంలోనూ వెనుకబాటుతనం, పారిశ్రామికంగా, పరిశ్రమలు నెలకొల్పి, ఉపాధి అవకాశాలు పెంపొందించకపోవడం కారణంగా బతుకుదెరువు కోసం ఆలేరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారు. 40ఏండ్లుగా ఆలేరుకు రావాల్సిన సబ్ రిజిస్టార్ కార్యాలయం, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఈనాటి వరకు రెవిన్యూ డివిజన్ కార్యాలయం, ఉన్నత విద్యకు సంబంధించి ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, కాలేజీలు లేకపోవడం, వైద్య కళాశాల, అగ్రికల్చర్ యూనివర్సిటీ, విశ్వవిద్యాలయం, ఏర్పాటు చేకపోవడం కారణంగా, పట్టణంలో వ్యాపారాలు సజావుగా సాగకపోవడంతో, చిరు వ్యాపారులు, ఇతర వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఒకసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పనిచేస్తున్న అప్పటి సీఎం రాజశేఖరరెడ్డి హయాంలో ఆలేరు పట్టణ పరిసర ప్రాంతంలో, విమానాలకు ఇంధనం నింపే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. 1970 సంవత్సరంలోనే ఆలేరు తాలూకాగా గొప్పగా ఒక వెలుగు వెలిగింది. ఎన్టీఆర్ ప్రభుత్వం వచ్చాక మండల వ్యవస్థ ఏర్పడింది. అభివృద్ధి ఆలేరు పట్టణంలో, పరిసర ప్రాంతాలలో నోచుకోకపోవడంతో రైతులు, కూలీలు, యువకులు, ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని సింగిల్ విండో మాజీ చైర్మెన్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలు తరలించుకుపోతున్నారు. ఆలేరు అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిధులు వెనుక పోయిన పరిస్థితులు గతంలో ఉన్నాయి. అదే పరిస్థితుల్లో గత ఆరేండ్లుగా ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ కోసం అయినప్పటికీ నత్త నడకగా సాగుతున్నాయి. వంద పడకల ఆసుపత్రిగా ప్రభుత్వ ఆసుపత్రిని చేయాల్సి ఉంది.స్థాయిలో వైద్యులను నియమించాలి. అందులో ప్రజలందరికీ అందేలా చూడాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు పై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి. అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. పెద్ద వాగు పైన ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు జరిగి అనేకమంది మృత్యువాత పడ్డారు. కొందరు అవిటి వారయ్యారు. వంతెనను, వెడల్పు చేసే ప్రక్రియలో పునర్నిర్మాణ పనులు చేపట్టాలి. యువతకు ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందించి, పట్టణ వ్యాపారస్తులకు, వ్యాపారాలు సజావుగా సాగేలా చూడాలి. వసాలమర్రి కి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన సందర్భంలో ఈ జనాభా లేని గ్రామానికి 25 లక్షల రూపాయలు ప్రకటించారు. 20వేల జనాభా కలిగిన మున్సిపాలిటీకి 50 లక్షల రూపాయలు కేటాయించడం పట్ల ప్రజల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో టాక్సీల పేరా, పన్నులు ఐదేళ్లపాటు పెంచకూడదని ఉన్నప్పటికీ ఇంటి పన్నులు పెంచి వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన మున్సిపాలిటీలకు మౌలిక వసతులు కల్పించడం కోసం 300 కోట్ల రూపాయలు కేటాయించాలి. అన్ని కాలనీలలో డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణ పనులు చేపట్టాలి. నీటి వనరులు, సీసీ రోడ్లు పనులు పూర్తి చేయాలి. ఆలేరు పట్టణం చుట్టూ అభివృద్ధి కోసం రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలి.



మూసీ బ్రిడ్జిపై గుంతలను పూడ్చాలని రాస్తారోకో

నవతెలంగాణ- వలిగొండ

వలిగొండ మూసీ బ్రిడ్జిపై పడిన గుంతలను పూడ్చాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం బ్రిడ్జిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ మూసీ బ్రిడ్జిపై గుంతలు పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని గుంతలు పడిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్యారి రామచందర్ మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యాన బోయిన యాదగిరి నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి వేముల లక్ష్మయ్య కవిడే కృష్ణ గోగు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వివిధగ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, వలిగొండ సర్పంచ్, స్థానిక నాయకులు సుమారుగా 250 మంది శుక్రవారం రోజున బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భముగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిపి నూతి రమేష్, వలిగొండ సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, వైస్ యంపిపి భాతరాజు ఉమా బాల్ నరసింహ, పసల జ్యోతి విజయానంద్,కుందారపు యశోద కోమురయ్య,యడవెల్లి సత్తమ్మ యాదయ్య,నీలం లలితా బాబురావు , కుంభం వెంకట పాపి రెడ్డి, గరిసె రవి,పల్లెర్ల జానకిరాం, కంకల కిష్టయ్య బత్తిని పాండు, వివిద గ్రామాలకు చెందిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాజపేటలో...

హైలెవెల్ బిడ్జిని వెంటనే నిర్మించాలి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

కొలనుపాక గ్రామ సమీపంలో ఉన్న బిక్కేర్ వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేయాలని ఎంపీపీ గందమల్ల అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాగు సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవహించడం వల్ల ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు కోరారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వీర మల్లయ్య ,నాయకులు ఇమ్రాన్ ఖాన్ ,గంధ మల్ల నవీన్, చరణ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హైలెవెల్ బిడ్జిలు నిర్మించాలని వినతి

రాజపేట : మండలంలోని పలు గ్రామాల్లోని కల్వర్టులపై హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పొట్టిమర్రి వాగు మీద బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.వరదలకు పంట నష్టం పోయిన రైతులందరికీ పరిహారం అందించాలని కోరారు. .ఈ కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, బైరా ఐలయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పోరాటాన్ని ఉధృతం చేస్తాం

జిల్లా చైర్మెన్ దాసరిపాండు, సలహాదారులు గణపతిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో మొండి వైఖరిని వ్యతిరేకించండి ని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి పాండు, జిల్లా సలహాదారులు పైళ్ల గణపతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మెలో భాగంగా వంటా వార్పు నిర్వహించారు. ఈ



భువనగిరిలో...



మోటకొండూరులో...

సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని ,సమస్యలు పరిష్కరించలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ , గ్రామపంచాయతీ వర్కర్స్అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్, నాయకులు గొల్లపల్లి స్వామి, రెడ్డిబోయిన ఐలయ్య, శంకర్, కుమారు, ఎల్లేష్ , కోటేశు రవి, అమ్మ , అనిత , లక్ష్మీ లు పాల్గొన్నారు.

బీబీనగర్ : పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే తమకు ఊరే దిక్కని పంచాయతీ కార్మికులు అన్నారు. శుక్రవారంమండల కేంద్రంలోని కార్మికులు చేపట్టిన సమ్మె 23వ రోజుకు చేరుకునప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి చర్యలు లేకపోవడంతో కార్మికులు మెడకు ఉరితాళ్లు వేసుకొని నిరసన తెలిపారు. చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతి కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించి కార్మికుల సమ్మె విరమింప చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్ట యాదమ్మ, గడ్డం ఈమేశ్వర్, బాలయ్య, సిలివేరు రమేష్, బానోతు సత్య, మూడవత్ గోపి, మంచాల మల్లేష్, బాలస్వామి, అండాలు, హేమలత, సుధా, భాగ్యమ్మ, మైసమ్మ, నరసమ్మ, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు : స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన సమ్మె 23వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికులు శుక్రవారం మెడకు ఉరితాళ్లు వేసుకొని నిరసనతెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ గోసంగి పరమేష్ ఆడెపు ,ఇస్తారు బోగారం వీరస్వామి, ఇందిరాల రామచంద్ర , రవి ,గంధ మల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలు

- నాలుగు ఇండ్లలో దోపిడీ
- బంగారం నగదు అపహరణ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్ లో నిన్న అర్ధరాత్రి ఎస్సీ కాలనీలో పొట్ట పుష్ప, భూషపాక సావిత్రి, పల్లరా ఆరాధన మూడు ఇండ్లలో దొంగలు పడి బంగారం, పట్టగొలుసులు, గ్యాస్ సిలిండర్ 3 లక్షల రూపాయల నగదును అపహరించారు. మూడు ఇండ్లకు సంబంధించిన కుటుంబ సభ్యులు ఊర్లకు వెళ్లడంతో ఇండ్లకు ఉన్న తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులను దుస్తువులను చిందర బందరా చేసి ఇంట్లో బీభత్సం సృష్టించారు. పక్కనే ఉన్న పోచమ్మ వాడలో శివ అనే మరో



ఇంట్లో దొంగలు పడి లాప్టాప్ 15 గ్రాముల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. సంఘటనా స్థలానికి పట్టణ సిఐ సుధీర్ కృష్ణ పరిశీలించారు. పట్టణంలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయి .

కూలిన ఇండ్లను పరిశీలించిన ఎంపీపీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నందనం, బోల్లేపల్లి గ్రామంలో ఏడతెరిపిలేని వర్షాల కారణంగా కూలిన ఇండ్లను భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాకాలం సందర్భంగా శిథిలావస్థలో ఉన్న, కూలీల ఇండ్ల వద్ద ప్రజలు ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందెల సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షులు కళ్లెం రంగయ్య,వనం రమేష్, పంచాయతీ కార్యదర్శి లోకేష్, వార్డు మెంబర్లు మట్ట సైదులు, గుంతకండ్ల బాలయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ సమావేశాలకు పుట్ట గిరీష్

నవతెలంగాణ-భువనగిరి

బెంగళూర్ లో బెహెతర్ భారత్ కీ భున్యాది ద్వారా నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ జాతీయ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. భారత దేశంలో సంపన్నుల చేతుల్లో రాజ్యాధికారం కొనసాగుతుంది అని బేహేతర్ భారత్ కీ భున్యాది అనే కార్యక్రమం ద్వారా వివరించారని తెలిపారు. మణిపూర్‌లో కొంత కాలంగా రాష్ట్రం అల్లకోల్లం అవుతుంటే నరేంద్ర మోడీ కి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముచ్యల మనోజ్ యాదవ్, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు గులరి నందరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

ములుగు బాధితులకు నిత్యావసర సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో అకాల వర్షాలతో అతలాకుతలమైన ములుగు బాధితులకు ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపుమేరకు ఆరాధన మార్క్స్ సొసైటీ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి నుండి నిత్యావసర వస్తువుల సామాగ్రి వాహనాన్ని పంపించారు. వెంటనే స్పందించి సహాయం చేసినందుకు ఎమ్మెల్యే సీతక్క మక్స్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సొసైటీ సభ్యులు ఎండీ ముజీబ్ సాజిద్ పప్పు ఆమెర్ జబ్బార్ జకి ముజఫ్ఫార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం విజ్ఞప్తి చేశారు.శుక్రవారం స్థానిక రహదారి బంగ్లాలో మీడియా సమావేశంలో తెలిపారు. 40ఏండ్లుగా ఈ నియోజకవర్గంలో పార్టీని నమ్ముకుని ఎంతోమంది కార్యకర్తలు తమ ఆస్తులను పోగొట్టుకున్నారని కార్యకర్తలని మోసం చేసే నాయకులు ఉన్నారు కానీ నాయకులను మోసం చేసే కార్యకర్తలు ఈ పార్టీలో లేరని తెలిపారు.రానున్న రోజులలో దేశంలో రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. భువనగిరి నియోజకవర్గంలో నాలుగు మండలాల లో రెండు మున్సిపాలిటీ పరిధిలో క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీల నియామకము బలంగా ఉందన్నారు. నాయకులు మారినంత మాత్రాన



పార్టీకి ఎలాంటి నష్టం లేదని పార్టీ కోసం పార్టీ కార్యక్రమాల కోసం పనిచేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని తెలిపారు ఈ నియోజకవర్గంలో గ్రూపులకు అతీతంగా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నుచ్చు నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శులు ఎడ్ల శ్రీనివాసు, కోట మహేందర్, మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి, ఎస్టీ సెల్ నాయకులు చిరంజీవి నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బాంబు శీను, మచ్చ పాండు, సిలువేరు నరసింహ పాల్గొన్నారు.



అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసిన మార్కెట్‌యార్డు డైరెక్టర్

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని ఎంతుర్కపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ శుక్రవారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హైమాక్స్ లైట్‌ను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి సొంత ఖర్చులు లక్ష నాలుగువేల రూపాయలతో నూతనంగా నిర్మించిన హైమాక్స్ లైట్‌ను గురువారం రాత్రి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తమ వంతు సహాయంగా సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీపీని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరు వేమన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ నాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్ జగన్ నాయక్, రాజు నాయక్, ,బచ్చనబోయిన యాదయ్య, బచ్చనబోయిన శ్రీనివాసులు, భాస్కర్, బొడ్డుపల్లి రామకృష్ణ, పంగ బలరాం, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల శేఖర్, తటిపాముల కృష్ణయ్య, కళ్లెపల్లి రాములు, కళ్ళేపల్లి రవి, మాచర్ల విజయ్, పాలడుగు లెనిన్, పెరుమాళ్ళ నరేష్, మాచర్ల ఉపేందర్, కళ్ళేపల్లి యాదగిరి, కళ్ళేపల్లి వెంకన్న పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని కలిసిన వెంకటేశ్

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం హైదరాబాదులో వారి నివాసంలో కలిశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సంక్షేమానికి పెద్దపీట వేశారరన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు మాజీ సర్పంచ్ నాదిరి రమేష్ ,గోరటి మహేష్. తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

హరితహారం భాగంలో శుక్రవారం వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 27వ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఇంటింటికి మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఫ్రైడే ను డ్రై డే గా నిర్వహించాలని, సీజనల్ వ్యాధులపై వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమములో సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, ఆర్ పి. దుగ్యాల, అరుణ, సానిటరీ జవాన్ పరశురాము, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జర్నలిస్టుల సమస్యలను సీఎం కేసీఆర్ వెంటనే పరిష్కరించాలని శుక్రవారం టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్ట్‌కార్డులు పంపించారు.ఆ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు మాట్లాడారు.ఉద్యమం సందర్భంగా సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.9 ఏండ్లుగా జర్నలిస్టులను ప్రభుత్వం మోసగిస్తూనే ఉందన్నారు.ఇచ్చిన ఏ ఒక్క సమస్యా అమలుకాలేదన్నారు.హుజూర్‌నగర్‌లో తప్ప జిల్లాలో 22 మండలాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని ఆరోపించారు.అర్హులైన జర్నలిస్టులందరికీ అన్ని మండలాల్లో ఇండ్ల మంజూరు చేసి గృహలక్ష్మీ పథకం కింద నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు విద్యాబాలపై 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు.రైలు ప్రయాణంలో 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు.సమస్యలపై పలుమార్లు ఉద్యమించినా ఫలితం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పలువురుజర్నలిస్టులు పాల్గొన్నారు.

మంచినీళ్ల చెరువును పరిశీలించిన నీటిపారుదల శాఖ అధికారులు

నవతెలంగాణ-నాగారం

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నాగారం మండలం వర్ధమానుకోట, ములకలచెరువు, మంచాలకుంట (మంచినీళ్ళ చెరువు) తెగిపోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ ప్రవాహంతో చెరువు మత్తడి కి ఉన్న గోడ కూలిపోయింది. దీంతో చెరువులోని నీరు బయటకు వెళ్తున్న విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ అధికారులు శుక్రవారం వెంటనే గ్రామానికి వెళ్లి చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ డీఈ పిచ్చయ్య మాట్లాడుతూ తాత్కాలికంగా కొంత నీటిని బయటకి పంపిన తర్వాత ఇసుక బస్తాలతో కట్టవేస్తామని తెలిపారు.మత్తడి గోడ నిర్మాణానికి రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు.ఈ మేరకు కలెక్టర్‌కు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలను పంపామన్నారు.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే నిర్మాణం పనులు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాలి శోభారాణి, ఎంపీఓ దార శ్రీనివాస్, బోయిని లింగమల్లు, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్, బైరుభిక్షం, సైదులు, సోమయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకలో కంకణాల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ ఉప సర్పంచ్ కట్కూరి నారాయణగౌడ్ రజిత దంపతుల కుమార్తె సహస్ర జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ జగన్ చారి బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, నిరంజన్‌గౌడ్, తరులు పాల్గొన్నారు.

కోదాడలో నీలి జెండా ఎగరేస్తాం

- బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్‌చౌహాన్

నవతెలంగాణ-కోదాడరూరల్



నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో నీలిజెండా ఎగరేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్‌చౌహాన్ దీమా వ్యక్తం చేశారు.శుక్రవారం పట్టణంలోని ఖమ్మంరోడ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాడుతున్నా ఏకైక పార్టీ బీఎస్పీ అన్నారు.70 సీట్లు బీసీలకు కేటాయించిన ఏకైక పార్టీ బీఎస్పీ ఒక్కటేనన్నారు.దమ్ముంటే బీసీలకు ఇచ్చే సీట్లను ప్రకటించాలని బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. బహుజనుల ఓట్ల తో నియోజకవర్గంలో గతంలో వెలమదొరలు తర్వాత రెడ్డి దొరలు అధికారాన్ని ఏలుతున్నారని తెలిపారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికలకు నియోజకవర్గానికి తమ పార్టీ అభ్యర్థిగా రజాకర్లపై విరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ వారసునిగా పిల్లుట్ల శ్రీనివాస్‌ను ఎంపిక చేశామన్నారు.కోదాడ రాజకీయాలు గందరగోళంగా ఉన్నాయని బహుజనులంతా ఏకమై పిల్లుట్ల శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.కోదాడ నియోజకవర్గంలో గతంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ పాదయాత్ర చేసినట్లు చేస్తామన్నారు.కోదాడలో తెలంగాణ రాష్ట్రంలో బహుజనరాజ్యం కోసం ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు.ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్,బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కోదాడ స్పెషల్ ఇన్‌చార్జి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్,జిల్లా అధ్యక్షుడు బుడిగం మల్లేష్‌యాదవ్,ఉపాధ్యక్షుడు పిడమర్తి దశరథ,జిల్లా కార్యదర్శి సాలె రామారావు,జిల్లా కమిటీ సభ్యులు మాతంగిఏసుబాబు, నియోజకవర్గ అధ్యక్షుడు కుంభంపాటి శ్రావణ్‌కుమార్, పాల్గొన్నారు.

ఆగస్టు 5న ఎంపీపీపై అవిశ్వాసం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాసపు ఓటింగ్‌ను ఆగస్టు 5 ఉదయం 11 గంటలకు మర్రిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ఆర్డీఓ శ్రీరాములు ఆదేశాలు జారీ చేశారని ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవిశ్వాసానికి సంబంధించిన నోటీసులను ఎంపీటీసీ సభ్యులకు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

చందుపట్లలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో ఈషా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత్ కుమార్‌రెడ్డి, సిబ్బంది కిరణ్, సాయి, నవీన్, మల్లన్న విద్యార్థి నాయకుడు జిల్లా సంపత్, జిల్లా ఉమేష్, ఆలకుంట్ల రాజు, ఆలకుంట్ల వెంకన్న, మాది సోమయ్య, జిల్లా ఎల్లమ్మ, బుడిగ నందిని, కొత్తపల్లి ఎల్లమ్మ, చంద్ర లచ్చమ్మ పాల్గొన్నారు.

వాణి ఫొటోస్టూడియో సైదులు అకాల మృతి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ సీనియర్ ఫొటోగ్రాఫర్, సూర్యాపేట అసోసియేషన్ గౌరవ సలహాదారులు, వాణి ఫొటోస్టూడియో సైదులు మరణం తీరని లోటని ఫొటో వీడియోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.శుక్రవారం స్థానిక కృష్ణటాకీస్ వద్ద నివసిస్తున్న సీనియర్ ఫొటోగ్రాఫర్ సైదులు పార్థివదేహంపై ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వారి మరణం పట్టణ ఫొటో వీడియోగ్రాఫర్ అసోసియేషన్‌కు తీరనిలోటన్నారు.ఆయన ఎన్నో ఏండ్లుగా పట్టణంలో ఫొటోస్టూడియో నడిపిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అన్నారు.ఎంతోమందికి సహాయసహకారాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరుయాదగిరి, సీనియర్ ఫొటోగ్రాఫర్ వెంకట్‌రెడ్డి,దుర్గా, విక్రమ్, శశిరెడ్డి, ఆర్ఆర్ ల్యాబ్‌గిరి, శేఖర్, సురేష్, పట్టణ ఫొటోగ్రాఫర్ పాల్గొన్నారు.

శాంతియుతంగా 'మొహర్రం' జరుపుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

అన్ని మతాల ప్రజలు సామరస్యంగా జరుపుకునేది 'మొహర్రం' అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య అన్నారు. నకిరేకల్ మునిసిపాలిటీలోని 7వ వార్డు బాబన్ సాహెబ్ గూడెంలో నిర్వహిస్తున్న 'మొహర్రం' కార్యక్రమానికి శుక్రవారం సాయంత్రం ఆయన హాజరై, పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింలు సంతోషంగా జరుపుకునేది మొమర్రం ఒక్కటేనని ఆయన అన్నారు. అంతకు ముందు ముస్లిం మతపెద్దలు ఆయనకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట టీపీసీసీ డెలికేట్ సుంకరబోయి నర్సింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, ఎలిజాల నాగారాజు, యూత్ నాయకులు ఆవుల వేణు, జిల్లా సంపత్ తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలో మొహరం పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీర్లతో పట్టణంలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ ప్రదర్శన చేశారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ తొమ్మిదో వార్డులో కుల మతాలకతీతంగా పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు. పీర్ల ప్రదర్శనను మాజీ కౌన్సిలర్ భవాండ్ల పాండు ప్రారంభించారు. శుక్రవారం పెద్ద సర్గర్ నిర్వహించారు. నేడు 29న శనివారం పిర్లు భాయిలో వేస్తారని అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలా వెంకన్న, దేశి రామ్ నాయక్, తెలుకుంట్ల శేఖర్, సైదులు, ముత్యాలు, పెంటయ్య, ఎం.నిరంజన్, పీ.యాదగిరి, నాగభూషణం, మైబెల్లి, షాకిర్, ముజఫర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి మరమ్మతు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని శివన్నగూడ-అంతంపేట గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమై గత కొంతకాలంగా రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి పూర్తిగా దెబ్బ తినడంతో బ్రిడ్జిని దాటే క్రమంలో నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. శివన్నగూడ సర్పంచ్ సబిత యాదగిరిరెడ్డి చొరవతో స్పందించిన అధికారులు శుక్రవారం తాత్కాలికంగా బ్రిడ్జ్ మరమ్మత్తు పనులను ప్రారంభించారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామం నుండి పీర్లను ఊరేగింపుగా చైర్మెన్ ఇంటికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ దంపతులు బెల్లం, ఊదు సమర్పించి, దట్టి కట్టి మాట్లాడారు. త్యాగానికి ప్రతిక మెహరం ఆని, హిందూ ముస్లింలు కలిసి జరుపుకునే పవిత్ర పండుగ మొహర్రం అన్నారు.

దేశానికే ఆదర్శం 'డబుల్' ఇండ్ల పథకం

త్వరలోనే లబ్దిదారులచే గృహప్రవేశాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పేదల ఆత్మగౌరవంతో జీవించేందుకు నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం పట్టణంలోని బాలాజీనగర్‌లో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వారు పరిశీలించారు.అనంతరం రూ.2.50కోట్లతో జరుగుతున్న డ్రింకింగ్‌వాటర్, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణపనులు, మౌలిక వసతుల పనులను పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనుల్లో వేగం పెంచి లబ్దిదారులు ఇబ్బందిపడకుండా నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పేదల సొంతింటి కల సహకారమైందన్నారు.ఇండ్లు రానివారు నిరుత్సాహపడకుండా అందరికీ త్వరలోనే రూ.3 లక్షల ఆర్థికసాయం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటిపద్మమధుసూదన్, బబీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,డీఈ సతీష్‌బాబు, కౌన్సిలర్లు కోటమధు, స్వామినాయక్, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్,మదార్, ఖదీర్‌పాషా, గుండెల సూర్యనారాయణ, కట్టెబోయినజ్యోతి శ్రీనివాస్, వంటిపులి రమా శ్రీనివాస్,అలవాల అపర్ణ వెంకట్, డాక్టర్ బ్రహ్మం,వంశీనాని,అబిధర్ నాయుడు ఏఈ రామ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నాగారం

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ హాజరుకానున్నట్టు ఎంపీపీ కూరంమణి వెంకన్న,ఎంపీడీవో జి.శోభారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎంపీపీకి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేట పట్టణంలోని శివజ్యోతిఆస్పత్రిలో తొంటి నరానికి శస్త్ర చికిత్స నిర్వహించుకుని విశ్రాంతి పొందుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షాన్ని బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు కొండ జానకిరాములు,పార్టీ ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు మామిడి నాగయ్య, రావిరాల జానకిరాములు శుక్రవారం సూర్యాపేటలోని వారి స్వగృహంలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపీపీ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.